నిరుపేద విద్యార్థులకు అండగా ఉంటా

- మెదక్ బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి

సిద్దిపేట, ఏప్రిల్ 1: నిరుపేద విద్యార్థులకు అండగా ఉండేందుకు రూ.100 కోట్లతో పీవీ ఆర్ ట్రస్టు ఏర్పాటు చేస్తానని మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ పి.వెంకట్రామిరెడ్డి అన్నారు. సోమవారం సిద్దిపేట పట్టణంలోని భారత్‌నగర్‌లో జరిగిన నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ యూత్, విద్యార్థి, సోషల్ మీడియా ముఖ్య నాయకుల సమావేశంలో



హాజరైన బీఆర్ఎస్ విద్యార్థి, యువజన నాయకులు

సిద్దిపేటలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి

ఆయన మాట్లాడారు. జిల్లా సమస్యలపై పూర్తి అవగాహన ఉన్నదని, ఢిల్లీలో పోరాటం చేసి సమస్యలన్నీ పరిష్కరిస్తానన్నారు. గెలిచిన తొమ్మిది నెలల్లో ఏడు నియోజకవర్గాల్లో ఫంక్షన్‌హాళ్లు నిర్మించి బీఆర్ఎస్ శ్రేణులకు సౌకర్యం కల్పిస్తానన్నారు. 11 ఏండ్లు మెదక్ గడ్డపై పని చేశానని.. ఇది తన అదృష్టమన్నారు.సిద్దిపేట జిల్లాను భారతదేశ పటంలో 10వ స్థానంలో నిలిపిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఉద్యోగం హక్కుగా భావించలేదని.. బాధ్యతగా భావించి పనిచేశానని గుర్తుచేశారు. పార్టీకి యువతే సారథులు, వారధులు అని..ఎన్నికల్లో గెలుపు కోసం యువత కీలక పాత్ర పోషించాలన్నారు. సోషల్ మీడియాలో ఏది వాస్తవమో.. అవాస్తవమో తెలియని పరిస్థితి ఏర్పడిందని.. అధికార పార్టీ, కేంద్రంలోని అధికార పార్టీల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని.. ప్రస్తుత కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి తేడాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులను కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువత, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

మెదక్ గడ్డపై గులాబీ జెండా ఎగురవేస్తాం

మాదాసు శ్రీనివాస్

గజ్వేల్, ఏప్రిల్ 1: మెదక్ గడ్డపై గులాబీ జెండా ఎగురవేస్తామని ఏఎంసీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మాదాసు శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ రాజీలేని పోరాటంతో పాటు పదేండ్లలో తెలంగాణ ఖ్యాతిని దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిపే దిశలో అన్ని రంగాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి ఏ మాత్రం సహకారం అందించకున్నా, కరోనా లాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను కేసీఆర్ కొనసాగించారన్నారు. నేడు రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ కేవలం రాజకీయ కక్షసాధింపులతోనే కాలం గడుపుతూ పాలనను గాలికొదిలేసిందన్నారు.

వెంకట్రామిరెడ్డిని గెలిపించుకుంటాం

మాట్లాడుతున్న అంబటి బాలచందర్‌గౌడ్

కొండపాక(కుకునూరుపల్లి), ఏప్రిల్ 1: మెదక్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అంబటి బాలచందర్‌గౌడ్ అన్నారు. సోమవారం కొండపాక మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ నుంచి మాజీ కలెక్టర్ వెంకట్రామిరెడ్డికి అవకాశం కల్పించారన్నారు. పదేండ్లలో మాజీ సీఎం కేసీఆర్ ప్రజలకు అందించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు కాంగ్రెస్ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెస్ పాలనలో చేతికొచ్చిన పాలాలు ఎండిపోతున్నాయన్నారు. సమావేశంలో బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు దోమల దుర్గాప్రసాద్, నాయకులు సాదుపల్లి కనకసేనగౌడ్, పాండు గౌడ్, కొడకండ్ల వెంకటేశ్, తిప్పారం హరీశ్, ఉనుగురి జైపాల్, పాశం శివ పాల్గొన్నారు.

నిత్యన్నదాన పథకానికి రూ.50,116



దాసరి శేఖర్ దంపతులకు రసీదు ఇస్తున్న చైర్మన్ పర్వాటకం లక్ష్మారెడ్డి

చేర్యాల, ఏప్రిల్ 1: కొమురవెల్లి మల్లన్న నిత్యన్నదాన పథకానికి మహబూబాబాద్ జిల్లా ఆదర్శనగర్‌కు చెందిన దాసరి శేఖర్ రత్న ప్రశాంతి దంపతులు సోమవారం మల్లన్న ఆలయ పునరుద్ధరణ కమిటీ చైర్మన్ పర్వాటకం లక్ష్మారెడ్డికి రూ.50,116 అందజేశారు. ఈ సందర్భంగా వారికి శాశ్వత నిత్యన్నదాన రాజపోషకుల రసీదు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పునరుద్ధరణ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దాతల సహకారంలో ఆలయం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో బుద్ది శ్రీనివాస్, మల్లన్న ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, ఆలయ ధర్మకర్త అల్లం శ్రీనివాస్ పాల్గొన్నారు.

మల్లికార్జునస్వామికి వెండిబిందె అందజేత

వెండి బిందెను అందజేస్తున్న మద్దూరు జడ్పీటీసీ గిరి కొండల్‌రెడ్డి

చేర్యాల, ఏప్రిల్ 1: కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయానికి కిలో వెండి బిందెను సోమవారం మద్దూరు జడ్పీటీసీ గిరి కొండల్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మల్లన్న ఆలయ పునరుద్ధరణ కమిటీ చైర్మన్ పర్వాటకం లక్ష్మారెడ్డి, మల్లన్న ఆలయ ప్రధానార్చకుడు కొమ్మూరి రాకేశ్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలి

మాట్లాడుతున్న ఏర్పుల మహేశ్

కొమురవెల్లి, ఏప్రిల్ 1: ప్రభుత్వం నిర్వహిస్తున్న టెట్ పరీక్ష ఫీజును వెంటనే తగ్గించాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు ఏర్పుల మహేశ్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం టెట్ ఫీజుతో నిరుద్యోగులపై ఎనలేని భారం మోపుతుందని విమర్శించారు. ఇప్పటికే హాస్టల్, కోచింగులకు వేలకు వేలు ఖర్చు పెడుతున్న నిరుద్యోగులకు టెట్ ఫీజు మరింత భారంగా మారిందన్నారు. ఇప్పటికైనా టెట్ పరీక్ష ఫీజును తగ్గించాలని లేని పక్షంలో విద్యార్థులు, నిరుద్యోగులతో కలిసి ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమావేశంలో బీఆర్ఎస్వీ నాయకులు యాట భిక్షపతి, అనిల్, రామగల్ల చింటు పాల్గొన్నారు.

శిఖరాలు అధిరోహించాలి

చేర్యాల, ఏప్రిల్ 1: విద్యార్థులు కష్టపడి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పాఠశాల హెచ్ఎం ఎండీ.అక్బర్ అలీ అన్నారు. సోమవారం చేర్యాల పట్టణంలోని గాయత్రి పాఠశాలలో అభ్యాస అకాడమీ నిర్వహించిన సాట్ సైంటిపిక్ ఆప్టిట్యూడ్ టెస్టు ఒలింపియాడ్‌లో 8వ తరగతి నుంచి రాళ్లబండి లిఖిత, 5వ తరగతి నుంచి కొలిపాక కావ్య రాష్ట్రంలో ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించగా, వారికి బహుమతులు ప్రదానం చేశారు.

రాజ్యాంగ రక్షణ యాత్ర కరపత్రం ఆవిష్కరణ

చేర్యాలలో రాజ్యాంగ రక్షణ యాత్ర కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

చేర్యాల, ఏప్రిల్ 1: జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో మంగళవారం నుంచి 8వ తేదీ వరకు రాజ్యాంగ రక్షణ యాత్ర చేపడుతున్నట్లు జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ తెలిపారు. సోమవారం చేర్యాల పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు నాయకులతో కలిసి రాజ్యాంగ రక్షణ యాత్ర కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కమలాపురం కిష్టయ్య, రిటైర్డు ఉద్యోగస్తులు పుట్ట యాదయ్య, శ్రీరామ్, పట్టణ అధ్యక్షుడు పుట్ట రాజు, నాయకులు పాకనాటి భాస్కర్, గుస్క కిష్టయ్య, అనిమల్ శ్రీధర్, బడుగు అనిల్, కాటం రాజశేఖర్, చింటు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో..

హుస్నాబాద్‌టౌన్, ఏప్రిల్ 1: రాజ్యాంగ మౌళిక సూత్రాల పునాదులను కేంద్రం ధ్వంసం చేస్తున్నదని మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు విమర్శించారు. రాజ్యాంగాన్ని పరిరక్షణ కోసం రాజ్యాంగ రక్షణ యాత్ర కరపత్రాన్ని హుస్నాబాద్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు యాస శ్రీనివాస్, హరీశ్‌బాబు, సదానందం, సావుల వెంకటస్వామి, బాలయ్య, వెంకటస్వామి, రమేశ్, వినోద్, శేఖర్, స్వామి, సాయికిరణ్, రమేశ్, రాజయ్య పాల్గొన్నారు.

'కడియం' కులంపై విచారణ జరపాలి

- సిద్దిపేట నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి దేవులపల్లి రాజేందర్

నంగునూరు, ఏప్రిల్ 1: స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కులంపై సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రతినిధి, సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి దేవులపల్లి రాజేందర్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు నంగునూరు మండల కేంద్రంలో టీఎస్ ఎమ్మార్పీఎస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణలో ఎస్సీ పార్లమెంట్ స్థానాలు మూడు ఉండగా.. అందులో రెండు స్థానాలు మాలలకే అవకాశం కల్పించి.. వరంగల్ ఎంపీ టికెట్ కూడా మాదిగ నేతలను కాదని.. కడియం కావ్యకు కాంగ్రెస్ టికెట్ ఇస్తే ఆ పార్టీని తెలంగాణలో అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో టీఎస్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రాజు, నాయకులు నర్సింహులు, కృష్ణ, రాజు పాల్గొన్నారు.

తాగునీటి కొరత రాకుండా చర్యలు తీసుకోవాలి

- సీఎస్ శాంతికుమారి

వీసీలో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 1: వేసవి నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటికి కొరత రాకుండా కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి తాగునీటి సరఫరా, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, వడదెబ్బ నివారణ చర్యలపై జిల్లా కలెక్టర్ మనుచౌదరి, ఇతర అధికారులతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎక్కడ తాగునీటి సమస్య వచ్చినా పరిష్కరించేందుకు అధికారులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఆయా జిల్లాల్లో నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా కస్టమ్ మిల్లింగ్ రైస్‌ను త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి ఉత్తమంగా తీర్చిదిద్దాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు గరీమా అగర్వాల్, శ్రీనివాస్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన యాత్ర

సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 1: ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటరు అవగాహనపై సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు చేస్తున్న సైకిల్ యాత్రను అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి సోమవారం కలెక్టరేట్‌లో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. నిష్పక్షపాతంగా, స్వచ్ఛందంగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటర్లందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలి

హుస్నాబాద్, ఏప్రిల్ 1: ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పోలింగ్ అధికారులు, సిబ్బంది పనిచేయాలని ఆర్డీవో రామ్మూర్తి సూచించారు. సోమవారం హుస్నాబాద్‌లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో పోలింగ్ అధికారుల శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్లు రవీందర్‌రెడ్డి, సంజీవ్‌కుమార్, మాస్టర్ ట్రైనర్లు శంకర్‌నాయక్, ప్రభాకర్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, రజాక్, రాజమౌళి, రాజేపాల్‌రెడ్డి, పోలింగ్ అధికారులు పాల్గొన్నారు.

అలయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్‌గా బాలచంద్రం

సిద్దిపేట టౌన్, ఏప్రిల్ 1: అలయన్స్ క్లబ్ జిల్లా నూతన గవర్నర్‌గా బాలచంద్రం నియమితులయ్యారు. ఇప్పటి వరకు జిల్లా గవర్నర్‌గా పనిచేసిన సోమ వనజ పదవీ కాలం సోమవారంతో ముగిసింది.ఈ మేరకు జిల్లా కేంద్రం సిద్దిపేట ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి గవర్నర్‌గా చకిలం బాలచంద్రంను నియమించారు. గవర్నర్‌గా పనిచేసిన సోమవనజ అలయన్స్ క్లబ్ సౌత్‌మట్టిపుల్ జాయింట్ పీఆర్వోగా బాధ్యతలు స్వీకరించారు. అలయన్స్ క్లబ్ కమిటీ చైర్మన్ ఆత్మరాములు,వైకుంఠం,రామచంద్రం,శివకుమార్,అంతయ్య పాల్గొన్నారు.

జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు చేతన్

చేతన్

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్ 1: మద్దూరు మండల కేంద్రానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు శ్రీశైలం కుమారుడు ఆరె చేతన్ జాతీయ స్థాయి సీనియర్ పురుషుల హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ఉమ్మడి మెదక్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కల్వకుంట్ల విజయ్‌బాబు సోమవారం తెలిపారు. ఈ నెల 4వరకు బీహార్ రాష్ట్రంలో జరుగనున్న హ్యాండ్‌బాల్ పోటీలో తెలంగాణ జట్టు తరపున ఆడనున్నారు. జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు చేతన్ ఎంపిక కావడంపై హ్యాండ్‌బాల్ జిల్లా అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కందుకూరి ఉపేందర్‌గుప్తా, దామెర మల్లేశంతో పాటు పలువురు హ్యాండ్‌బాల్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

నృసింహస్వామి కల్యాణోత్సవం నిర్వహిస్తున్న వేద పండితులు, హాజరైన భక్తులు

నాచగిరిలో స్వామివారి కల్యాణం

గజ్వేల్/వర్గల్, ఏప్రిల్ 1: నాచగిరి లక్ష్మీ నరసింహస్వామి కల్యాణోత్సవం ఆదివారం రాత్రి 10 గంటలకు వైభవంగా జరిగింది. స్వామివారు అమ్మవారి మెడలో మాంగళ్యధారణ చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి అన్నపూర్ణ పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. వేదపండితులు స్వామివారి కల్యాణోత్సవ క్రతువుకు శ్రీకారం చుట్టారు. అమ్మవారికి ఎదుర్కోళ్ల నిర్వహించారు. యజ్ఞోపవితధారణ, కంకణధారణ జరిగాయి. కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు తరలివచ్చారు.

బీజేపీని చిత్తుగా ఓడించాలి

గజ్వేల్, ఏప్రిల్ 1: పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక బీజేపీని చిత్తుగా ఓడించాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని టీవైఆర్ గార్డెన్‌లో జరిగిన రాణే కంపెనీ సాధారణ సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ కార్మిక చట్టాలను రద్దు చేసిందన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లికార్జున్, జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య, కార్యదర్శి గోపాలస్వామి, కంపెనీ యూనియన్ నాయకులు వేణుగోపాల్, స్వామి, భిక్షపతి, చంద్రశేఖర్‌రెడ్డి, రవికుమార్, సాజిద్ పాల్గొన్నారు.

విశ్వనాథ్‌పల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

రాంపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అడిషనల్ డీఆర్డీవో మధుసూదన్

ప్రతి ధాన్యం గింజనూ కొనుగోలు చేస్తాం

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

కొండపాక(కుకునూరుపల్లి), ఏప్రిల్ 1: పండిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నదని అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం కొండపాక మండలంలోని విశ్వనాథ్‌పల్లి, రవీంద్రనగర్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 418 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభిస్తుందని, రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2203, బీ గ్రేడ్‌ధాన్యానికి రూ. 2180 మద్దతు ధర చెల్లించనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సరిపడా గన్నీబ్యాగులు సిద్ధంగా ఉన్నాయన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తాగునీటి సౌకర్యం కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్, ఎంపీడీవో సత్యనారాయణ, మండల వ్యవసాయాధికారి ప్రియదర్శిని, వెలుగు సమాఖ్య డీఎం హరీశ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వాసవి లింగరావు, ఐకేపీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

గిరిపల్లిలో

గజ్వేల్, ఏప్రిల్ 1: గజ్వేల్ వ్యవసాయ మార్కెట్‌లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో, మండలంలోని గిరిపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఏడీఏ బాబునాయక్, ఎంపీడీవో ప్రవీణ్, పీఏసీఎస్ సీఈవో బాలయ్య, మార్కెట్ కమిటీ సూపర్‌వైజర్ మహిపాల్ పాల్గొన్నారు.

కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

మిరుదొడ్డి, ఏప్రిల్ 1: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించాలని ఎంపీడీవో గణేశ్‌రెడ్డి, ఐకేపీ ఏపీఎం కృష్ణారెడ్డి అన్నారు. అక్బర్‌పేట, ధర్మారం గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఈవో నిర్మల, సీసీలు ప్రభాకర్, అక్బర్, ఆయా గ్రామాల వీవో లీడర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బంజేరుపల్లిలో..

నారాయణరావుపేట, ఏప్రిల్ 1: కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీరాములు అన్నారు. మండల పరిధిలోని బంజేరుపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్, ఏపీఎం ధర్మసాగర్, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

బెజ్జంకిలో

బెజ్జంకి, ఏప్రిల్ 1: మండల కేంద్రంలోని మార్కెట్‌యార్డులో కొనుగోలు కేంద్రాన్ని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జయదేవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, డీపీఎం కరుణాకర్‌రెడ్డి, ఎంపీవో విష్ణు, ఎంపీవో నర్సయ్య, ఏఎంసీ కార్యదర్శి వెంకటయ్య పాల్గొన్నారు.

చాట్లపల్లిలో

జగదేవ్‌పూర్, ఏప్రిల్ 1: మండలంలోని చాట్లపల్లిలో జిల్లావ్యవసాయాధికారి శివకుమార్, ఎంపీడీవో యాదగిరి స్థానిక నాయకులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో సాగువుతున్న ఆయిల్‌పామ్ తోటలను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దారు కృష్ణమోహన్, ఎంపీవో శ్రీనివాసవర్మ, మండల వ్యవసాయాధికారి వసంతరావు, ఏపీవో ఆనంద్, ఆర్ఐ నాగరాజు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

తొగుట, ఏప్రిల్ 1: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తున్నదని అడిషనల్ డీఆర్డీవో మధుసూదన్ అన్నారు. మండలంలోని రాంపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీఎం ముగ్దంఅలీ,ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయాధికారి మోహన్, పీఆర్‌పీ రామకృష్ణారెడ్డి, సంఘం అధ్యక్షురాలు మమత,స్వర్ణలత, సీసీ రజని, పంచాయతీ కార్యదర్శి అశ్విని పాల్గొన్నారు.

గన్నీబ్యాగులు లేకుండానే ప్రారంభోత్సవాలు

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్1: మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లోని పలు గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి చేతులు దులుపుకొంటున్నారు. పౌరసరఫరాలశాఖ అధికారులు మాత్రం కొనుగోలు కేంద్రాలకు గన్నీబ్యాగులను సరఫరా చేయలేదు. దీంతో గన్నీబ్యాగులు లేకుండా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిస్తే ఏంలాభమని రైతులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి కొనుగోలు కేంద్రాల్లో గన్నీబ్యాగులను అందుబాటులో ఉంచాలని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

వల్లంపట్లలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ సీఈవో బోయిని శ్రీధర్

చాట్లపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి శివకుమార్

విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్న అర్చకులు

విగ్రహం ప్రతిష్ఠాపన

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్1: మద్దూరులోని గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. సోమవారం ఉదయం అర్చకుడు పార్నంది ఆంజనేయశర్మ వైదిక నిర్వహణలో ప్రతిష్ఠాపనోత్సవాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం బొడిగం శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో మహా అన్నదానం చేశారు. బీఆర్ఎస్ మండల నాయకుడు దుబ్బుడు వేణుగోపాల్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో అర్చకులు రవీందర్‌శర్మ, ప్రశాంత్, పానుగంటి తిరుపతయ్య, గౌడ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

మూలనక్షత్ర విశేష పూజలు

గజ్వేల్ /వర్గల్, ఏప్రిల్ 1: ప్రసిద్ధ వర్గల్ విద్యాధరి క్షేత్రంలో సోమవారం మూలనక్షత్ర విశేష పూజలు వైభవంగా జరిగాయి. తెల్లవారుజామున ఆలయ వ్యవస్థాపక చైర్మన్ చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు మూల మహోత్సవానికి అంకురార్పణ చేశారు. అనంతరం అమ్మవారికి విశేష అభిషేకం, చండీ హోమం, ప్రత్యేక పూజలు, లక్ష పుష్పార్చన నిర్వహించారు.

ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు అవగాహన

గజ్వేల్, ఏప్రిల్ 1: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గ్రామాల్లో గంజాయి వంటి వాటిపై యువకులకు అవగాహన కల్పించాలని సీఐ సైదా అన్నారు. సోమవారం మండలంలోని ధర్మారెడ్డిపల్లిలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని పరిస్థితులను అవగాహన చేసుకోవడానికి ఇలాంటి క్యాంపులు ఉపయోగపడుతాయన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, టెక్నాలజీని మంచి కోసమే ఎక్కువగా వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

కొండపాకకు గోదావరి జలాలు

కొండపాక(కుకునూరుపల్లి), ఏప్రిల్ 1: తపాస్‌పల్లి రిజర్వాయర్ డీ4 కాల్వ ద్వారా సోమవారం విడుదల చేసిన గోదావరి జలాలు కొండపాకకు చేరుకున్నాయి. దీంతో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము విజయకుమార్, రైతులతో కలిసి గోదావరి జలాలకు పూజలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొండా సురేఖ, మంత్రులు దామోదర రాజనర్సింహా, పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్